క్లుప్తంగా

తెలంగాణ డిప్యూటీ సీఎం రాక



విమానాశ్రయం నుంచి బయటకు వస్తున్న భట్టి విక్రమార్క

గోపాలపట్నం: ఒడిశాలోని రాయగడలో జిల్లా కోరాపుట్‌లో నిర్వహించే కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొనేందుకు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బుధవారం సాయంత్రం విశాఖ చేరుకున్నారు. ఇక్కడి నుంచి గురువారం కోరాపుట్ బయలుదేరనున్నారు. విమానాశ్రయం నుంచి నగరంలోని నోవాటెల్ హోటల్‌కు వెళ్లారు. ఆయనకు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు.

రేపు విద్యుత్ ఉండని ప్రాంతాలు

గోపాలపట్నం: నరసింహానగర్, పెట్రోల్ బంక్, కొత్తపాలెం ఫీడర్ల పరిధిలో నిర్వహణ పనులు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఈఈ పోలాకి శ్రీనివాసరావు తెలిపారు. గోపాలపట్నం బంక్ ఏరియా, ఇందిరానగర్, నరసింహానగర్, గణేష్ నగర్, లక్ష్మీనగర్, గోపాలపట్నం ప్రధానరహదారి, రామకృష్ణానగర్, కొత్తపాలెం సంతోష్‌నగర్, నాగేంద్ర కాలనీ, సూర్యానగర్, డీఏఆర్‌నగర్, గణపతినగర్ ప్రతంతాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్ఏడీ ప్రాంతంలో ..

కాకానినగర్ ఫీడర్ పరిధిలో సాకేతపురం, రెల్లి వీధి, వినోద్‌నగర్, విమాన్‌నగర్, కాకానినగర్, ఎన్ఏడీ ఏరియా, హెచ్‌పీ ఏవియన్, ఐఎన్ఎస్ డేగా ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఈఈ బీకే నాయుడు తెలిపారు.

ఇంటింటి ప్రచారంలో డిప్యూటీ మేయర్



శివశివానీ స్కూల్ ఏరియాలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీధర్, అల్లా కృష్ణ

విశాఖ విద్య: వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్‌కుమార్, బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరుతూ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ బుధవారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. 52వ వార్డు పరిధిలోని వుడా లే అవుట్ కాలనీ, శివశివానీ స్కూల్ ఏరియాల్లో ఇంటింటికీ తిరిగి వైఎస్సార్ సీపీ నుంచి పోటీ చేస్తున్న ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ, జియ్యాని విజయ్, జీ. రామకృష్ణ, శ్రీదేవి వర్మ , వుడా లే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

వెంకన్న ఆలయంలో విశేష హోమం



పూర్ణాహుతి నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానానికి చెందిన కొండదిగువ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బుధవారం హోమం విశేషంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలోని వేదికపై చక్రపెరుమాళ్లను అధిష్టంపజేశారు. హోమ గుండం వద్ద విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం , మండపారాధన, అగ్నిప్రతిష్ఠ, హోమం, పూర్ణాహుతి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. భక్తులకు స్వామివారి ప్రసాదం అందజేశారు. దేవస్థానం స్థానాచార్యులు టి.పి. రాజగోపాల్ అర్చకులు కె.కె. భార్గవ్ తదితరులు హోమం నిర్వహించారు.

వైఎస్సార్ సీపీ విజయానికి కృషి చేయండి

- పార్టీకి కార్యకర్తలే కీలకం
- ఈ 12 రోజులు మరింత శ్రమించాలి
- మన మేనిఫెస్టోపై విస్తృత ప్రచారం చేయాలి
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్ కుమార్



సమావేశానికి హాజరైన పార్టీ శ్రేణులు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆనంద్ కుమార్

విశాఖ విద్య: పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ విజయానికి ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. నియోజకవర్గ పరిధి 52వ వార్డు కరాస శ్రీ దుర్గా వేమన భవనంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో జరిగిన పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తలతో బుధవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ ఈసారి పశ్చిమ నియోజకవర్గంలో విజయం సాధించాల్సిందేనన్నారు. ఇందుకు పార్టీ క్యాడర్ శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. పార్టీకి కార్యకర్తలే కీలకమని, వారి సేవలను ఎప్పటికీ గుర్తుంచుకుంటామన్నారు. మే 13న పోలింగ్ జరుగనుందని, ఇందుకు ఇంకో 12 రోజులు మాత్రమే గడువు ఉన్నందున ప్రతీ నిమిషం ఎంతో విలువైనదన్న విషయం గుర్తించాలన్నారు. పార్టీ క్యాడర్ అంతా ప్రణాళికబద్ధంగా పని చేయాలన్నారు. మన పార్టీ మేనిఫెస్టో గురించి ఇంటింటికీ తెలియజేయాలన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాట ఇస్తే, కచ్చితంగా అది నెరవేరుతుందనే విషయాన్ని అందరికీ చెప్పాలన్నారు. 2019 ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతీ హామీ అమలు చేయడం జరిగిందని, మేనిఫెస్టోలో లేనివి కూడా ప్రజా సంక్షేమం కోసమని పథకాలు అమలు చేసిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదన్నారు. మళ్లీ గెలిస్తే, ప్రజలకు ఎంత మేలు జరుగుతుందనేది వివరించాలన్నారు. డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ మాట్లాడుతూ ఈసారి పశ్చిమ నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ గెలుపు ఖాయమని, ఆనంద్‌కుమార్‌కు భారీ మెజార్టీ ఇచ్చేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు అహర్నిశలు పనిచేయాలన్నారు. ఆనంద్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గం అభివృద్ధి పుంతలు తొక్కుతుందని, ఇదే విషయాన్ని అందరికీ తెలియజేసి, ఓట్లు అభ్యర్థించాలని విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లాకృష్ణ అన్నారు. పార్టీ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ పార్టీ పరిశీలకులు రెహమాన్, పేడాడ రమణికుమారి, జి.రామకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమానికే మా మద్దతు



మాట్లాడుతున్న కాలనీ పెద్దలు



ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న కాలనీ వాసులు

విశాఖ విద్య: సంక్షేమ పథకాలను ఇంటికి అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆధ్వర్యంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే మళ్లీ రావాలని ప్రజానీకం అంతా ముక్తకంఠంతో నినదించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు ఆడారి ఆనంద్ కుమార్, బొత్స ఝాన్సీకు ఓటు వేయాలని కోరుతూ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, విశాఖ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లా కృష్ణ ఆధ్వర్యంలో 52వ వార్డు అధ్యక్షుడు జియ్యాని మారుతీ అధ్యక్షతన బుధవారం మద్రిపాలెం వుడా లే అవుట్ కాలనీలో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. పిల్లలు, పెద్దలు, ముఖ్యంగా మహిళలు స్వచ్ఛందంగా తరలివచ్చి ఆత్మీయ సమావేశంలో భాగస్వామ్యులయ్యారు. నాడు–నేడు పరిపాలన చూశామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావాలని తామంతా కోరుకుంటున్నామని కాలనీ అసోసియేషన్ పెద్దలు వెల్లడించారు. ఆపద అని వెళ్లిన వారికి లేదనకుండా సాయం అందించే ఆడారి ఆనంద్ కుమార్ లాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉంటే నియోజకవర్గ ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందనే నమ్మకం అసోసియేషన్ పెద్దలు అభిప్రాయం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో 52వ వార్డు పార్టీ నాయకుడు జియ్యాని విజయ్, జీ. రామకృష్ణ, మహిళా నాయకురాలు శ్రీదేవి వర్మ, మద్రిపాలెం వుడాలే అవుట్ కాలనీ అసోసియేషన్ కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సారథ్యంలో అన్నివర్గాలకు మేలు



63వ వార్డులో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆడారి ఆనంద్‌కుమార్



ఆడారి ఆనంద్‌కుమార్‌ను సత్కరిస్తున్న మహిళలు

వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్

సింథియా : పేదలకు, రైతులకు, విద్యార్థులకు అండగా ఉన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి గెలిపించుకోవాలని వైఎస్సార్‌సీపీ విశాఖ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 63వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వార్డు వైఎస్సార్‌సీపీ ఇంచార్జ్ పిలక రామ్మోహనరెడ్డి, వార్డు అధ్యక్షుడు సోమాధుల సురేష్ ఆధ్వర్యంలో వార్డులో ఇంటింటికీ తిరుగుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా ఆడారి ఆనాంద్‌కుమార్ మాట్లాడుతూ జన బలమే గీటురాయిగా, సామాజిక న్యాయమే పరమావధిగా, గెలుపే లక్ష్యంగా జగన్‌మోహన్‌రెడ్డి సైన్యం అడుగులు వేస్తోందన్నారు. 175 నియోజకవర్గాల్లోనూ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పనిచేస్తున్నారన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారన్నారు. ప్రభుత్వ పథకాలు అందినవారంతా మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. అనంతరం వైఎస్సార్‌టీయూసీ 3 జిల్లాల ఇంచార్జ్ కలిదిండి బద్రీనాథ్ మాట్లాడుతూ విభజన తర్వాత 2014లో, 2024లో పార్టీలన్నీ కలిసి జగన్‌పై పోటీకి వచ్చాయని, ఒంటిరిగానే జగనన్న వారికి ఎదుర్కొని చరిత్రలో నిలిచిపోయేలా విజయం సాధించారన్నారు. మళ్లీ జగనన్నే మళ్లీ చరిత్ర తిరిగరాయబోతున్నారని, ఈ ఎన్నికలతో అటు టీడీపీ, జనసేన కనుమరుగవడం ఖాయమన్నారు. కూటిమి మేనిఫెస్టో అబద్ధాల పుట్ట అన్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం నిరంతరం కృషి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా ఉంటూ, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను, విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీని అత్యధిక మోజార్టీతో గెలిపించాలని కోరారు.

వైఎస్సార్‌సీపీకి మద్దతుగా ప్రచారం



ఆర్పీపేటలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నర్సింహారావు

కంచరపాలెం: జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెం పరిధి రామ్మూర్తిపంతులుపేట, గవర కంచరపాలెం ప్రాంతాల్లో బుధవారం పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గవర కార్పొరేషన్ చైర్మన్ కొణతాల వెంకట నర్సింహరావు ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం చేశారు. రామకృష్ణ, సాంబశివమూర్తి, రాము, నాగరాజు, ప్రసాద్, గోవింద్, నూకరాజు, వెంకటరావు, బి కృష్ణరాజు, తదితరులు పాల్గొన్నారు.

'కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దు'



దీక్ష శిబిరం వద్ద నినాదాలు చేస్తున్న పోరాట కమిటీ నాయకులు

కూర్మన్నపాలెం: కార్మిక శక్తిని తక్కువ అంచనా వేయొద్దని ఉక్కు పరిరక్షణ, పోరాట కమిటీ నాయకులు హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్తామన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో చేపడుతున్న రిలే నిరాహార దీక్షలు బుధవారం నాటికి 1175వ రోజుకు చేరుకున్నాయి. దీక్షల్లో ఎల్ఎంఎంఎం, ఎస్‌బీఎం కార్మికులు కూర్చుని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముందుగా కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకుని దీక్షా శిబిరం వద్ద జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

62వ వార్డులో విస్తృత ప్రచారం



62వ వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు

సింథియా : వైఎస్సార్‌సీపీ మళ్లీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి సాధ్యమని 62వ వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు అన్నారు. బుధవారం 62వ వార్డు పరిధి అల్లూరిసీతారామరాజు కాలనీలోని పోలింగ్‌బూత్ నంబర్ 145లో పరిధిలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక నాయకులతో కలిసి పోలింగ్‌బూత్ పరిధిలోని గడప గడపకు వెళ్లి ఫ్యాను గుర్తుపై ఓటు వేసి పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వార్డు వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు భీశెట్టి గణేష్, సచివాలయ కన్వీనర్లు బాబూరావు, డాక్టర్ చింతాప్రభాకర్, జీవన్, గృహసారథులు, ఆయా పోలింగ్ బూత్‌ల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్, పీవీ సురేష్, అనిల్‌కుమార్

వాడవాడలా మేడే వేడుకలు



గోపాలపట్నం బంక్ వద్ద వేడుకల్లో పాల్గొన్న సీపీఎం నాయకులు



ఎన్ఎస్‌టీఎల్‌లో కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న సీఈ యూనియన్ నాయకులు

గోపాలపట్నం: గోపాలపట్నం బంక్ జంక్షన్‌లో సీపీఎం ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని కార్మిక నేతలు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, గోపాలపట్నం జోన్ కార్యదర్శి బలివాడ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.జీవీఎంసీ 92వ వార్డు శానిటరీ కార్యాలయం వద్ద పారిశుధ్య కార్మికులు మేడే వేడుకలు ఘనంగా నిర్వహించా రు. కార్మికులు మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు. ఎన్ఎస్‌టీఎల్ సివిలియన్ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రపంచ కార్మికుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్టీఎల్‌లో పనిచేస్తున్న కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీఈ యూనియన్ ప్రధాన కార్యదర్శి జేఎస్ఎన్ వర్మ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో

సింథియా : జీవీఎంసీ 63వ వార్డు చింతల్లోవ గ్రామంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మిక దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జెండాను ఎగురవేసి అనంతరం బాటసారుల కోసం మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షులు గిరిబాబు మాట్లాడుతూ కార్మిక శక్తి ఎదురులేదని, కార్మికులు తలచుకుంటే ఏమైనా చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమానికి మండల చెన్నారావు, గంరెడ్డి ప్రసాద్, రామారావు, సత్యం, త్రినాధ్, వాసుపల్లి, శ్రీను ఇతర కార్మికులు తదితరులు పాల్గొన్నారు. మే డే సందర్భంగా పశ్చిమ నియోజకవర్గం కాకరలోవ, సింథియా న్యూకాలనీ, మల్కాపురం, చింతల్లోవ తదితర ప్రాంతాల్లో సీపీఐ, ఏఐటీయూసీ నాయకులు జెండాను ఆవిష్కరించి, అనంతరం మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.పైడిరాజు, బి.సత్యానందరావు, గండ అప్పారావు, సత్యనారాయణరెడ్డి, ప్రకాష్, మహాలక్ష్మి, గుడాల రాంబాబు, సత్యాంజనేయ పాల్గొన్నారు.

మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతంలో మే డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. వైఎస్సార్ టీయూ జిల్లా అధ్యక్షుడు రాయపురెడ్డి అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో 60వ వార్డు పరిధి వాకింగ్ పార్క్ సమీపాన, కోరమాండల్ గేటు ఎదురుగా జరిగిన జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అతిథిగా పాల్గొని జెండా ఎగువేశారు. అనంతరం కార్మికులంతా అక్కడ ఏర్పాటు చేసిన కేక్‌ను ఆడారితో పాటు వార్డు కార్పొరేటర్ పి.వి.సురేష్‌లు కట్ చేసి కార్మికులకు,యూనియన్ ప్రతినిధులకు తినిపించారు. కార్యక్రమంలో నాయకులు దాడి సత్యనారాయణ, వైఎస్సార్‌టీయూసీ ప్రతినిధులు భూపతిరెడ్డి, మల్లేశ్వరరావు, హనుమంత్‌రావు, గుంట సుందర్‌రావు, ఆకుల కనకరాజు, అప్పలకొండ, సూర్యరావు, చిన్నారెడ్డి పాల్గొన్నారు. అలాగే హెచ్‌పీసీఎల్ లేబర్ గేటు వద్ద జరిగిన మే డే వేడుకల్లో జిల్లా ఇంటక్ ప్రధాన కార్యదర్శి భోగవల్లి నాగ భూషణం పాల్గొన్నారు.



చలివేంద్రం ఏర్పాటు చేసి మజ్జిగ పంపిణీ చేస్తున్న భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు

ఐక్యతకు చిహ్నం యాదవులు

ఆత్మీయ సమావేశంలో వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్



మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్



సమావేశానికి హాజరైన యాదవ సోదరులు

మల్కాపురం : ఐక్యతకు చిహ్నం యాదవులు అని, వారు మాట ఇస్తే కట్టుబడి ఉంటారని, చాలా మంది యాదవులను శుభసూచికంతో చూస్తారని వైఎస్సార్ సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. 58 వార్డు పరిధిలో వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో పారిశ్రామిక ప్రాంత యాదవు సంఘాల ప్రతినిధులు, సభ్యులతో ఆత్మీయ సమావేశం బుధవారం సాయంత్రం నిర్వహించారు. సమావేశానికి అతిథిగా ఆడారి పాల్గొన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన శ్రీకృష్ణుడు చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖలోని యాదవులు ఎంతో ఆప్యాయతతో మెలుగుతారని, పేదరికంలో ఉన్న మంచి వైపే అడుగులు వేస్తారన్నారు. యాదవులు అంటే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎనలేని అభిమానం అన్నారు. అందుకే విశాఖలో పరిధిలో ఎమ్మెల్సీ, మేయర్, వుడా చైర్మన్ వంటి ఉన్నత పదవులతో పాటు యాదవ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారికి అనేక పదవులు ఇచ్చారన్నారు. యాదవులు సామాజిక భవనం కోసం ఏ ప్రభుత్వాలు భూమి కేటాయించలేదని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాత్రమే ఎండాడ వద్ద కోట్లాది రూపాయలు విలువ చేసే 50 సెంట్ల స్థలాన్ని ఇచ్చిందని గుర్తు చేశారు. యాదవుల కోసం ఇంత చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. తాను పోటీ చేస్తున్న పశ్చిమ పరిధి యాదవ సోదరులకు ఎల్లవేళలా అండగా ఉంటానని తెలిపారు. ఇండ్రస్ట్రియల్ ఏరియా ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్‌యాదవ్ సభకు అధ్యక్షత వహించగా పార్టీ రాష్ట్ర నాయకులు ఉరుకూటి అప్పారావుయాదవ్, గొలగాని శ్రీనివాస్‌యాదవ్, గాజువాక కార్పొరేటర్ ఉరుకూటి చందుయాదవ్, పుర్రె అప్పారావు యాదవ్, తోనంగి వెంకటరమణి, నమ్మి శ్రీను యాదవ్‌లతో పాటు మల్కాపురం, శ్రీహరిపురం, వెంకన్నపాలెం, ప్రకాష్‌నగర్, నక్కవానిపాలెం ప్రాంతాల నుంచి యాదవ సంఘాల ప్రతినిధులు,సభ్యులు హాజరయ్యారు.

నేటి నుంచి కూచిపూడి నృత్యంలో శిక్షణ

కంచరపాలెం: గొల్ల కంచరపాలెం సీతారామ మందిరంలో మీనాక్షి కూచిపూడి డ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 2 నుంచి జూన్ 1 వరకు వేసవి శిక్షణ శిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకురాలు మీనాక్షి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కూచిపూడి బేసిక్స్, కూచిపూడి ఐటెమ్స్, కూచిపూడి థీమ్స్, ఫోక్ డాన్స్, సినీ క్లాసికల్ నృత్యాలపై ప్రతి రోజూ సాయంత్రం 5 నుంచి 6 గంటలకు శిక్షణ ఇస్తామన్నారు. ఆసక్తి గల కళాకారులు ముందుగా పేర్లు నమోదు చేసుకోవాలని, వివరాలకు 7680010709 నంబర్‌లో సంప్రదించాలని ఆమె కోరారు.

92వ వార్డులో ఆడారి మాలతి ప్రచారం



వుడాకాలనీలో ప్రచారం చేస్తున్న ఆడారి మాలతి, బెహరా భాస్కరరావు

గోపాలపట్నం: జీవీఎంసీ 92వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సతీమణి ఆడారి మాలతి ప్రచారం నిర్వహించారు. వుడా కాలనీలో ఇంటింటికీ వెళ్లి బొట్లు పెడుతూ ఆప్యాయంగా పలకరిస్తూ ఆడారి ఆనంద్ కుమార్‌ను, ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బెహరా భాస్కరరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గుణిశెట్టి శ్రీనివాసరావు, 92వ వార్డు అధ్యక్షుడు అప్పలస్వామి నాయుడు, అనుబంధ సంఘాల నాయకులు కన్వీనర్లు గృహ సారథులు పాల్గొన్నారు.

అందరి వాడు ఆడారి ఆనంద్



ఓటు అభ్యర్థిస్తున్న పిల్లా రమాకుమారి

మల్కాపురం : ఆనంద్ మీ వాడు..నిత్యం మీతో ఉంటూ సమస్యలను పరిష్కరిస్తున్నాడు..అటువంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటే అందరికీ మేలు జరగుతుందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ సోదరి పీలా రమాకుమారి విజ్ఞప్తి చేశారు. 58వ వార్డు పరిధిలో పలు ప్రాంతాల్లో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆనంద్ కుమార్ అధికారం లేకున్నా మీ అందరికోసం అధికారులతో మాట్లాడి కోట్లాది రూపాయలతో అభివృద్ధి చేసిన విషయం అందరూ గుర్తుంచుకోవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీతో పాటు పశ్చిమ ఎమ్మెల్యేగా ఆడారి ఆనంద్‌ను భారీ మోజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ గులిగిందల లావణ్య, వార్డు పార్టీ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్‌రాజు, నాయకులు తోనంగి వెంకటరమణియాదవ్, కృష్ణ పాల్గొన్నారు.